వడ్ల కొనుగోలు సజావుగా సాగేలా చూడాలి

ఓదెల, నవంబర్ 13: వడ్ల కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులు, నిర్వాహకులను సూచించారు. కొలనూర్, లంబాడితండాలో కలెక్టర్ బుధవారం పర్యటించారు. వడ్ల కొనుగోలు, కుటుంబ సర్వే తీరును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్ పాషా, ఏడీఏ శ్రీనాథ్, ఏవో భాస్కర్, ఏపీఎం లతామంగేశ్వరి, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ముత్తారం, నవంబర్ 13: మైదంబండలో నిర్వహిస్తున్న ఇంటింటా సర్వేను డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీశ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ప్రతి రోజు 15 ఇండ్లకు తగ్గకుండా సర్వే చేయాలని సూచించారు. సర్వే సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు.

'గ్రూప్ -3' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి, నవంబర్13: గ్రూప్–3 పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి సూచించారు. గ్రూప్ -3 పరీక్షలకు ఏర్పాట్లు, సన్నద్ధతపై జిల్లా కలెక్టర్లతో టీజీపీఎస్సీ చైర్మన్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు వీసీలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ పాల్గొన్నారు.

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జేఅరుణ శ్రీ సూచించారు. టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలకు ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 8,946 మంది అభ్యర్థుల కోసం 18 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి సీఓస్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. సమావేశంలో ఏసీపీలు, అధికారులు పాల్గొన్నారు.

దీపావళి బోనస్‌పై త్వరలో నిర్ణయం

పాలకుర్తి, నవంబర్13: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులకు దీపావళి బోనస్ కోసం గత 10రోజులుగా శాంతియుతంగా గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి చేస్తున్న రిలే నిరాహార దీక్షను బుధవారం ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్‌హెడ్ పార్థసారథి సందర్శించి విరమింపజేశారు. కర్మాగారం టాప్ మేనేజ్‌మెంట్‌తో రెండురోజులుల్లో చర్చలు జరిపి గౌరవప్రదమైన బోనస్ ఇప్పిస్తామని ప్లాంట్‌హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఆర్‌హెడ్ పార్థసారథిలు హామి ఇవ్వడంతో మేజార్టీ కార్మికుల అభిప్రాయం మేరకు రిలేనిరాహార దీక్ష విరమిస్తున్నట్లు గుర్తింపు సంఘం అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి తెలిపారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చొరవతీసుకుని టాప్ మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరిపి సమస్యను పరిష్కరిస్తున్నందుకు ఎమ్మెల్యే మకాన్‌సింగ్‌కు యూనియన్ అధ్యక్షుడు బయ్యపుమనోహర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి దాడిమహేష్, వర్కింగ్‌ప్రెసిడెంట్ పర్శవేణి శ్రీనివాస్‌యాదవ్, క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్, యూనియన్ కార్యవర్గసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎస్సార్ నిధుల వినియోగం, పురోగతిపై సమీక్ష

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 13: సింగరేణి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల వినియోగం, చేపట్టిన పనుల పురోగతిపై డైరెక్టర్ పీపీ జీ వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (పర్సనల్) బెర్నెడేట్ నికోలస్ అన్ని ఏరియాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభావిత పరిసర గ్రామాలకు 2014–15 నుంచి 2018–19 వరకు మంజూరైన సీఎస్ఆర్ ప్రాజెక్టుల స్థితి, 2019–21కి సంబంధించిన కొనసాగుతున్న ప్రాజెక్టు స్థితి, పొదుపులు, సవరణ ప్రతిపాదనలపై చర్చించారు. సీఎస్సార్‌పై కేటాయించిన పనులను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన ప్రాజెక్టుల ఫొటోలు, ఇతర వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆర్జీ–2 ఏరియా అధికారులు రాముడు, అనిల్‌కుమార్, ధనుంజయ ఉన్నారు.

నేడు ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవం

జ్యోతినగర్, నవంబర్ 13: దేశ ఆర్థికాభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తూ, తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంతో రామగుండం కేంద్రంగా దక్షిణాది రాష్ట్రాలకు వెలుగు పంచుతున్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ వెలుగుల దివ్వె ఎన్టీపీసీ రామగుండం ప్లాంటు ఆవిర్భవించి నేడు 46ఏళ్లు పూర్తి చేసుకొని 47వ వసంతంలోకి అడుగిడుతున్నది. 1978 నవంబర్ 14న శంకుస్థాపనతో బొగ్గు ఆధారిత విద్యుత్ రంగంలో 2600మెగావాట్ల వెలుగులను విరజిమ్మి దేశంలోనే ప్రథమంగా ఐఎస్ఓ 14001 సర్టిఫికెట్ పొందిన ఎకైక ప్రాజెక్టుగా నిలిచింది. ఏపీ పునర్విభజన చట్టంలోని తెలంగాణకు కేటాయించిన 4వేల మెగావాట్లలో మిగిలి ఉన్న 2400మెగావాట్లకు ఫేస్ 2 కింద చెపట్టేందుకు ఈనెల 29న ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ కార్పొరేట్ లక్ష్యం దిశలో రామగుండం ఎన్టీపీసీ నిర్దేశించిన విద్యుదుత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇక సామాజిక బాధ్యతల్లో ప్రభావిత గ్రామాలకు కొండంత అండగా నిలిచి సామాజిక సేవకు ప్రతిరూపంగా నిలుస్తోంది. ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసమే 2005లో సీఎస్ఆర్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)పేరిట ప్రారంభించుకున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏయేడు కాయేడు నిధులను పెంచుకుంటూ సామాజిక సేవను తన భుజాలపై వేసుకుంది.

నేడు రైజింగ్‌డే వేడుకలు

ఉదయం 8 గంటలకు టౌన్‌షిప్‌లో పెద్దఎత్తున ప్రభాత్ ఫేరి , అనంతరం 8.30 గంటలకు జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్‌తో, 10.30నిమిషాలకు బీ టైపు క్వార్టర్స్ ప్రారంభోత్సవం రాత్రి, మరుసటి రోజు రాత్రి కాకతీయ ఫంక్షన్‌హల్ లో రెండురోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, 16న టౌన్‌షిప్‌లోని మహాత్మా గాంధీ స్టేడియంలో రాత్రి 7 గంటలకు బాలీవుడ్ స్టార్స్‌తో సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలను చెపట్టనున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు /హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **25 నవంబర్ 2024**న మ. **12.30** గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేదీ	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX2614	గజ్జి శైలజ	162483	25 అక్టోబర్ 24	32.08	30.67
2	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4187	తొగెటి రవి	106229	25 అక్టోబర్ 24	21	19.95
3	జగిత్యాల	XXXXXXXXXXX0395	జలిగామ లక్ష్మీ	61265	25 అక్టోబర్ 24	12	12
4	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4752	కడ్తన్ రాహుల్	68599	25 అక్టోబర్ 24	12.8	12.54
5	కోరుట్ల C2387 TG	XXXXXXXXXXX4757	మహ్మద్ అమీర్	290490.9	25 అక్టోబర్ 24	59.35	58.54
6	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX4262	మహమ్మద్ మునీరుద్దీన్	118778	25 అక్టోబర్ 24	23.5	22.96
7	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX9987	కోడూరి సుదీర్ కుమార్	96043	26 ఆగస్టు 24	19.7	19.3
8	కోరుట్ల C2387 TG	XXXXXXXXXX2875	మహమ్మద్ సల్మాన్	87636	25 అక్టోబర్ 24	19.25	17.74
9	జగిత్యాల	XXXXXXXXXX5398	మహమ్మద్ షహీద్ హుస్సేన్‌ఖాన్	52286	25 అక్టోబర్ 24	10.9	10.6
10	కమాన్ బ్రాంచ్ KAKRN TG	xxxxxxxxxxxxx0951	హీన తబసుం	96773	25 అక్టోబర్ 24	25.4	18.9
11	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx0786	నక్క నాగరాజు	84103	15 మార్చి 24	13.51	11.76
12	కమాన్ బ్రాంచ్ KAKRN TG	xxxxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్‌ఖాన్	64073	24 సెప్టెంబర్ 24	14.9	14.7
13	కరీంనగర్	xxxxxxxxxxxxx0007	రాకేష్ కుమార్ శర్మ	469817	24 సెప్టెంబర్ 24	102.2	98.2
14	కరీంనగర్	xxxxxxxxxxxxx2304	రాకేష్ కుమార్ శర్మ	255186	24 సెప్టెంబర్ 24	68.4	52.4
15	కరీంనగర్	xxxxxxxxxxxx1363	సిపెల్లి రమేష్	171027	25 అక్టోబర్ 24	38.6	36.6
16	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx4401	బొలగం రాజేందర్	92576	25 అక్టోబర్ 24	22.6	21.65
17	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxxx1136	బొలగం రాజేందర్	50366	01 అక్టోబర్ 24	12.75	12
18	రామగుండం	xxxxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస	67514	07 జూన్ 24	9.08	8.98
19	పెద్దపల్లి	xxxxxxxxxxxxx6062	సుంకరి రూపావాణి	143432	07 జూన్ 24	23.6	23.12
20	పెద్దపల్లి	xxxxxxxxxxxxx9027	గంట రాజు	127067	24 సెప్టెంబర్ 24	23.3	22.36
21	పెద్దపల్లి	xxxxxxxxxxxxx7641	సుల్తాన్ రాజేష్ కుమార్	130596	25 అక్టోబర్ 24	29	27.84
22	రామగుండం	xxxxxxxxxxxxx5016	మల్లేష్ పల్పుల	45933	24 సెప్టెంబర్24	9.5	9.31
23	రామగుండం	xxxxxxxxxxxxx9688	మహమ్మద్ అబ్దుల్ ముఖీద్	71335	25 అక్టోబర్ 24	14.95	14.65

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30**గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ట్రాక్ పునరుద్ధరణ పనుల్లో కూలీలు

పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఘోర ప్రమాదం.. 12 బోగీలు ధ్వంసం

- జాయింట్ ఊడిపోయి.. వ్యాగన్లు ఒకదానిపై మరోటి పడి ప్రమాదం
- ఓవర్‌లోడ్, కాలంచెల్లిన వ్యాగన్లతోనే ప్రమాదమని ప్రాథమిక అంచనా
- 300 మీటర్ల దూరం మూడు ట్రాక్‌లు చిందర వందర
- ★ ఎలక్ట్రికల్ లైన్ డ్యామేజ్.. దక్షిణమధ్య రైల్వేకు కోట్లలో నష్టం
- యుద్ధప్రాతిప్రాతిపదికన పునరుద్ధరణ పనులు
- 20 రైళ్ల దారి మళ్లింపు

పాలకుర్తి, నవంబర్13: పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ రైల్వేస్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామం (282/37/38 మైలురాయి) వద్ద మంగళవారం రాత్రి ఘోర రైలు ప్రమాదం జరిగింది. కర్ణాటక బల్లారి నుంచి ఉత్తరప్రదేశ్‌కు వెళ్తున్న ఐరన్ కాయిల్స్ (ఇనుప రోలర్ల లోడ్) వ్యాగన్ రాఘవపూర్ స్టేషన్ సమీపంలో మీడిల్ ట్రాక్‌పై నడుస్తుండగా భారీ ప్రమాదం జరిగింది. 44బోగీలు ఉన్న గూడ్స్ రైలు వ్యాగన్‌లో ముందు 9వ్యాగన్ల అనంతరం జాయింట్ ఊడిపోయింది. ఒక్కసారిగా 12వ్యాగిన్లు ఒక్కదానిపై ఒకటిపడి 12బోగిలు ధ్వంసం కాగా, దక్షిణ మధ్య రైల్వేకు రూ.కోట్లలో నష్టం వాటిల్లింది. ఒక్కదానిపై ఒకటి వ్యాగిన్లు దొర్లడంతో 300 మీటర్ల మేర మూడు ట్రాక్‌లు ధ్వంసమయ్యాయి. ఎలక్ట్రికల్ లైన్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి.

భారీగా రైళ్ల దారి మళ్లింపు

ప్రమాదం జరిగిన వెంటనే దక్షిణమధ్య రైల్వే ఈమార్గం గుండా నడిచే 20 రైళ్లను రద్దు చేసింది. పలు రైళ్లను దారి మళ్లించింది. యశ్వంతపూర్ ముజాఫర్‌పూర్, కాచిగూడ నాగర్‌సోల్, కాచిగూడ కరీంనగర్, కరీంనగర్ కాచిగూడ, సికింద్రాబాద్ రామేశ్వరం, రామేశ్వరం సికింద్రాబాద్, సికింద్రాబాద్ తిరుపతి, తిరుపతి సికింద్రాబాద్, ఆదిలాబాద్ పార్లీ, పార్లీ ఆదిలాబాద్, అకోలపూర్ణ, పూర్ణ అకోల, ఆదిలాబాద్‌నాందేడ్, నాందేడ్ ఆదిలాబాద్, నిజామాబాద్ కాచిగూడ, కాచిగూడ రాయచూర్, రాయచూర్ కాచిగూడ, గుంతకల్‌బోధన్, బోధన్ కాచిగూడ, కాచిగూడ గుంతకల్ రైళ్లను రద్దు చేసింది. పూణే కరీంనగర్, కరీంగన్ పూణే, ధౌడ్‌నిజామబాద్, నిజామాబాద్ పండాపూర్ రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్టు రైల్వే అధికారులు ప్రకటనలో తెలిపారు.

యుద్ధప్రాతిపదికన పనులు

ప్రమాద విషయం తెలిసిన వెంటనే వివిధ విభాగాల రైల్వే అధికారులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సికింద్రాబాద్ నుంచి బల్లార్షా వరకు ఉన్నతాధికారులు, వెయ్యి మంది కూలీలు చేరుకొని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆరు ప్రొక్లెయిన్లు, నాలుగు జేసీబీలు, నాలుగు భారీ క్రెయిన్లను ఉపయోగిస్తున్నారు. మంగళవారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పట్టాలపై పడి ఉన్న 12బోగీలను తొలగించారు. 300 మీటర్ల నూతన ట్రాక్‌ను పునరుద్ధరించారు. దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, డీఆర్ఎం భరతేశ్‌కుమార్, కలెక్టర్ కోయశ్రీహర్ష, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులను సమీక్షించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ నుంచి భారీ వాహనాలను తెప్పించి, రెండు ట్రాక్‌లను పూర్తిస్థాయిలో నిర్మించారు. ప్రస్తుతం ఎలక్ట్రికల్, సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నారు. రాత్రి ఏడున్నర గంటలకు ఒక ట్రాక్‌ను సిద్ధం చేసి, గూడ్స్‌ను నడిపించారు. ఈ ప్రమాదంపై పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం హయాంలో వరుసగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని, నాణ్యత, రక్షణ ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని విమర్శించారు.

2006లో ఇదే ప్రాంతంలో ప్రమాదం

ప్రస్తుతం జరిగిన కన్నాల శివారు ప్రాంతంలోనే 2006లో బొగ్గు, మక్కల లోడ్‌తో వెళ్తున్న గూడ్సురైళ్ల వ్యాగన్లు పట్టాలు తప్పి ఢీ కొన్నాయి. సుమారు 18 ఏళ్ల తర్వాత మళ్లీ కన్నాల వద్దే ప్రమాదం జరిగింది. తెల్లవారేసరికి గ్రామ సమీపంలో భారీ ప్రమాద దృశ్యాలు కనబడేసరికి గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల్లో భయం కనిపించింది. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలను ఇంతవరకు రైల్వేశాఖ అధికారిక ప్రకటన చేయలేదు. రాఘువాపూర్ రైల్వేస్టేషన్ వరకు గతేడాది నూతనంగా మూడో రైల్వేలైన్ నిర్మించి, రైల్వే శాఖ గూడ్స్ వ్యాగన్లను నడిపిస్తున్నది.

ట్రినిటిలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్

పెద్దపల్లి కమాన్, నవంబర్ 12 : పెద్దపల్లి ట్రినిటి ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులకు ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా స్థానిక సీబీఎస్‌ఈలో రోజు బుధవారం క్రీడాపోటీలు నిర్వహించారు. ఇక్కడ ట్రినిటీ విద్యాసంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

పెద్దపల్లి టౌన్, నవంబర్13: బాసర ఐఐటీ విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి నాయ్యం చేయాలని యూనివర్సిటీలోకి వెళ్లేందుకు యత్నించిన ఏబీవీపీ నాయకులను ప్రైవేట్ సెక్యూరిటీతో దాడి చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం బుధవారం ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం తీరుపై ఏబీవీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ నాయకులు రాసూరి ప్రవీణ్, దినేశ్, అరవింద్, గణేశ్, వినయ్, విక్రాంత్, సాయి, అరవింద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం మానుకోవాలి

పెద్దపల్లి టౌన్, నవంబర్13: తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కుటుంబ సభ్యులు, కొందరు గిట్టనివారు సోషల్ మీడియాలో తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు మానుకోవాలని పెద్దపల్లి మున్సిపల్ పదో వార్డు కౌన్సిలర్ గాదె మాధవి అన్నారు. బుధవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తన కుటుంబానికి చెందిన 28 గజాల భూమిని తన మరిది చంద్రశేఖర్‌కు దానంగా 2018లోనే రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. తరువాత కుటుంబ అవసరాలకు అతని అనుమతితోనే ఆ భూమిని లీజుకు తీసుకొని టీ స్టాల్ ఏర్పాటు చేశామని, ప్రతి నెల కిరాయి చెల్లిస్తున్నట్లు వివరించారు. తడకలతో వేసిన షెడ్డు వర్షాలకు కూలిపోవడంతో, టీ స్టాల్ కోసం కంటెనయిర్ ఏర్పాటు చేస్తుండగా పనులు అడ్డుకోవడం సరికాదన్నారు. తన మరిదికి కొంత మంది లేనిపోనివి చెప్పి కుటుంబంలో కలహాలు రేపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దానంగా ఇచ్చిన భూమిని కబ్జా చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఆమె వెంట భర్త గాదె మోహన కృష్ణారెడ్డి ఉన్నారు.

టాస్క్ బృందంతో భేటీ

పెద్దపల్లి రూరల్, నవంబర్ 13: పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్ర బృందం సభ్యులను మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల బృందం సభ్యులు బుధవారం కలిశారు. టాస్క్ రీజినల్‌డైరెక్టర్ గంగాధర్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కౌసల్యా సింగ్, ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌ను కళాశాల టాస్క్ ట్రైనింగ్ ఇంచార్జి వెంటకేశ్వర్లు, టాస్క్ ఇన్‌చార్జి ఊట్ల శ్రీధర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ సెంటర్‌కు ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్ టీశ్రీనివాస్ భరోసా ఇచ్చారు.

వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధూకర్

మంథని, నవంబర్ 13: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో దర్యాపూర్‌కు చెందిన సురేందర్ పటేల్– ప్రత్యూష పటేల్, ఏఎల్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో దీప్తీ–సుమంత్‌ల వివాహ వేడుకలకు హాజరయ్యారు.

ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరిగౌడ్

జ్యోతినగర్, నవంబర్ 13: ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరిగౌడ్ ఎన్నికైనట్లు సంఘం వ్యస్థాపక అధ్యక్షుడు పాపిరెడ్డి, సలహాదారుడు అనంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ లయన్స్‌క్లబ్‌లో ట్రస్మా రాష్ట్ర జనరల్‌బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రెండేళ్ల పాటు ఈ కమిటీ కొనసాగనుంది. పాఠశాలల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధికి పాటుపడనున్నట్లు యాదిగిరిగౌడ్ పేర్కొన్నారు.

మ్యాచింగ్ గ్రాంట్ అందజేత

రామగిరి, నవంబర్ 13: సింగరేణి ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–2 గని ప్రమాదంలో మృతి చెందిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్‌ల కుటుంబాలకు రూ.20లక్షల మ్యాచింగ్ గ్రాంట్ చెక్కులను ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు బుధవారం అందజేశారు. సింగరేణి ఉద్యోగుల చందా రూపంలో వచ్చిన రూ. 10 లక్షలకు అదనంగా మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో రూ. 10లక్షలు సింగరేణి యాజమాన్యం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రఘుపతి, కార్మిక సంఘాల నాయకులు రామచంద్రారెడ్డి, కోట రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాస రావు, ఇన్‌ఛార్జి పర్సనల్ అధికారి గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి మురళి ఉన్నారు.

మధుమేహంపై అవగాహన

రామగిరి, నవంబర్ 13: అంతర్జాతీయ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి అడ్రియాల లాంగ్‌వాల్ గనిపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ పద్మ కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ జనార్దన్, భద్రత అధికారి రమేశ్, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

బాలోత్సవ్ ప్రారంభం

కమాన్‌పూర్, నవంబర్ 13: మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో బుధవారం బాలోత్సవ్ కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులు చిత్రలేఖనంతో పాటు మట్టితో తయారు చేసిన వివిధ రకాల బొమ్మలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

కమాన్‌పూర్, నవంబర్ 13: జూలపల్లికి చెందిన బత్తుల వెంకటేశ్ ఇటీవల మృతి చెందగా, బుధవారం అదే గ్రామానికి చెందిన మాదాసు సాగర్ 25 కిలోల బియ్యం వితరణ చేశారు. తన తండ్రి జ్ఞాపకార్థకంగా సాయం అందించినట్లు తెలిపారు.

స్వశక్తితో ఆర్థిక స్వావలంబన

రామగిరి, నవంబర్ 13: మహిళలు స్వశక్తిని నమ్ముకున్నప్పుడే ఆర్థిక స్వావలంబన సాధిస్తారని ఆర్జీ–3 సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు అన్నారు. మార్కెట్‌లో మేకప్ ఆర్టిస్ట్ బుద్దుల శోభారాణి–రవీందర్‌కు చెందిన మనీషా బ్యూటీ పార్లర్‌ను బుధవారం ప్రారంభించారు.

వచ్చే ఏడాది కూడా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

యైటింక్లయిన్ కాలనీ,నవంబర్ 13: ఆర్జీ–2 ఏరియా వచ్చే ఏడాది కూడా ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సీపీ అండ్ పీ జీఎం, కార్పొరేట్ కమిటీ కన్వీనర్ ఏ.మనోహర్ అన్నారు. ఈమేరకు ఆర్జీ–2 కాన్ఫరెన్సు హాలులో కమిటీ సభ్యులు, జీఎంలు సూర్యనారాయణ రాజు, సాయిబాబా, సీహెచ్ వెంకయ్య, మధార్, దిలీప్‌లతో కలిసి ఓసీపీ–3, వకీల్‌పల్లి గని ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించేందుకు సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మార్చి వరకు సింగరేణిలోని వివిధ గనులు సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుందని తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాధించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావల్సిన స్పేర్ పార్ట్స్ గురించి కమిటీ సభ్యులు చర్చించారు. కార్యక్రమంలో అఫిషియేటింగ్ జీఎం మధుసూదన్, వకీల్‌పల్లి గని అధికారి సంతోష్‌కుమార్, ఇంజినీర్ రాజాజీ, డీజీఎం మురళీకృష్ణ, ఎర్రన్న, నర్సింగరావు, చంద్రశేఖర్, రవికిరణ్, రహమత్ అలీ, సుభాష్ పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 13: సింగరేణి ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో కార్పొరేట్ టార్గెట్ కమిటీ బృందం పర్యటించింది. ఆ విభాగం జనరల్ మేనేజర్ మనోహర్, ఓసీపీల విభాగం జీఎం సూర్యనారాయణ రాజు, పీపీ విభాగం జీఎం సాయిబాబా, ఐఈ విభాగం ఏజీఎం వెంకయ్యతోపాటు ఇతర కమిటీ సభ్యులు ఆర్జీ–2 సుధాకర్ రావుతోపాటు వివిధ గనుల అధికారులతో సమావేశమయ్యారు. 2025–26లో నిర్దేశించాల్సిన లక్ష్యం, ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబీ వెలికితీత తదితర అంశాలపై చర్చించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి భూగర్భ, ఓసీపీలకు కావాల్సిన యంత్రాలు, యంత్ర సామగ్రి, పనిముట్లు, సదుపాయాలు అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఇంజినీర్ విజయ శేఖర్ బాబు, ఎస్‌వోటు జీఎంలు రఘుపతి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రాజశేఖర్, చంద్రశేఖర్, వివిధ గనుల పాల్గొన్నారు.

ఆటల్లోనూ రాణించాలి

మంథని, నవంబర్ 13: విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని డీఈవో మాధవి సూచించారు. మంథనిలోని క్రీడా మైదానంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల విద్యార్థులకు బుధవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పెద్దపల్లి జట్టు విజయం సాధించగాచ సిరిసిల్ల జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వీకే రవి, విద్యాశాఖ అధికారులు, పీఈటీలు పాల్గొన్నారు.

ఉద్యోగికి అభినందన

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 13: ఆర్జీ–2 పర్సనల్ విభాగంలోని ఏటీబీ సెల్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్న జీ దేవేందర్‌ను తోటి ఉద్యోగుల సమక్షంలో డీజీఎం ఎస్ అనిల్ కుమార్ బుధవారం సన్మానించారు. ఉద్యోగుల అత్యుత్తమ పనితీరు, పనిలో శ్రేష్టత కేటగిరి కింద నగదు ప్రోత్సాహకం అందించారు. తనకు కేటాయించిన విధులనే గాకుండా ఆర్జీ–2 ఉద్యోగుల జీతాలకు సంబంధించి ఏలాంటి సమస్యలు లేకుండా ఒక్క ఫిర్యాదు లేకుండా అదనంగా పని చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం వేణుగోపాల్, ఉద్యోగులు శివశంకర్, సత్యనారాయణ, రాజగోపాల్, మౌనిక, దేవరెడ్డి, సురేష్, సమత పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లకు మద్దతు ధర



పెద్దపల్లి రూరల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో శ్రీమాల

పెద్దపల్లి రూరల్, నవంబర్ 12: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వడ్లకు మద్దతు ధర లభిస్తుందని, దళారుకు అమ్ముకొని నష్ట పోవద్దని డీసీవో శ్రీమాల అన్నారు. గౌరెడ్డిపేటలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఇక్కడ పెద్దపల్లి విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, సీఈవో మదన్ మోహన్, డైరెక్టర్లు కొమ్ము సుధాకర్, మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు

అంతర్గాం, నవంబర్ 13: ఎక్లాస్‌పూర్, ఆకెనపల్లి, బ్రాహ్మణపల్లి, ముర్మూరు, ఎల్లంపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామైక్య సంఘం నిర్వాహకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రామగిరి, నవంబర్ 13: ముస్త్యాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం స్వరూపరాణి ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీ గుర్రం రమేశ్, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభావిత గ్రామాల్లో డైరెక్టర్ పర్యటన

గోదావరిఖని, నవంబర్ 13: సింగరేణి ఆర్జీ–1 పర్యటనకు వచ్చిన భారత ప్రభుత్వ సైంటిస్ట్–ఎఫ్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమెట్ చేంజ్ డైరెక్టర్ తరుణ్ కత్తుల పర్యటన బుధవారం సింగరేణి ప్రభావిత గ్రామాల్లో కొనసాగింది. గ్రామ పరిసరాల్లో రేమిడేషన్ ప్లాన్, న్యాచురల్ కమ్యూనిటీ రిసోర్స్‌పై ముస్త్యాల, సుందిల్ల, జనగామలో రోడ్ల నిర్మా ణం, సోలార్ లైట్స్, ఆర్ఓ ప్లాంట్స్, జనగామలోని ఉన్నత పాఠశాలలో నిర్మించిన ఆదనపు తరగతి గదులు, వంట గది, గోదావరి తీరం పుష్కారఘాట్‌ను సందర్శించారు. అనంతరం జీడీకె 2,2ఏ ఇంక్లైన్ వద్ద నిర్మాణంలో ఉన్న 17ఎంఎల్‌డీ(సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు)ను సందర్శించి పనులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ జీఎం బీ సైదులు, అధికారులు రవికిరణ్, సీహెచ్ శ్రీనివాస్, ఏరియా ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, ఫారెస్ట్ అధికారి కర్ణ, సివిల్ ఇంజినీర్ వసంత్‌కుమార్ ఉన్నారు.

నమ్మి మోసపోయాం..డబ్బులు ఇప్పించండి

సుల్తానాబాద్, నవంబర్ 13 : ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో కుట్టుమిషన్లు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకొని, డబ్బులు ఇప్పించాలని వంద మహిళలు సుల్తానాబాద్ పోలీసులను ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. మూడేళ్ల క్రితం మియాపూర్, సుద్దాల, చిన్నకల్వల, కనుకుల, మంచరామి గ్రామాలతో పాటు వీణవంక మండలం వీణవంక, మామిడాలపల్లి గ్రామాలకు చెందిన మహిళలకు ఓ స్వచ్ఛంద సంస్థ పేరు చెప్పి మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇప్పించారు. అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు ఇప్పిస్తామని, ప్రతి మహిళ నుంచి రూ. 900 చొప్పున పెద్ద మొత్తం డబ్బులు వసూలు చేశారు. కానీ కుట్టు మిషన్లు ఇవ్వకపోగా, కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ, మహిళలు బుధవారం సుల్తానాబాద్ ఠాణాకు చేరుకున్నారు. స్పందించిన ఎస్సై శ్రావణ్ కుమార్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులతో మాట్లాడారు. గురువారం వచ్చి డబ్బులు చెల్లిస్తామని చెప్పడంతో మహిళలు వెనుదిరిగారు. డిజిటల్ యుగంలో రోజుకో రకమైన మోసాలతో ప్రజలను మోసం చేస్తున్నారని, వారి మాటలు నమ్మిపోవద్దని ఎస్ఐ సూచించారు.

విద్యార్థులకు అవగాహన

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 13: పట్టణంలోని గుడ్‌మార్నింగ్ గ్రామర్ హైస్కూల్లో షీటీమ్ బుధవారం అవగాహన సదస్సు నిర్వహించింది. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, డ్రగ్స్‌పై నిర్మూలనపై షీటీమ్ సభ్యురాలు స్నేహలత అవగాహన కల్పించారు. షీటీమ్ సభ్యుడు సురేశ్, కరస్పాండెంట్ సమ్మారావు, హెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పత్తి కొనుగోళ్లు

పెద్దపల్లి, నవంబర్13: పెద్దపల్లి ఏఎంసీలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. బుధవారం క్వింటాలు పత్తికి గరిష్ఠ ధర రూ. 7022 పలికింది. 408 మంది రైతులు 1599 సంచుల్లో తీసుకొచ్చిన 1758 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధికంగా రూ. 7002, అత్యల్పంగా రూ. 5956 పలికిందని మార్కెట్ సెక్రటరీ దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు.

పోస్టల్ డిపాజిట్ల గల్లంతుపై విచారణ

రామగిరి, నవంబర్ 13 : బేగంపేటలోని బ్రాంచి పోస్ట్ ఆఫీస్‌లో జరిగిన డిపాజిట్ల గల్లంతుపై పోలీసులు బుధవారం విచారణ చేపట్టారు. బేగంపేట పోస్టాఫీస్‌లో 54 మంది డబ్బులు డిపాజిట్ చేయగా, బీపీఎంగా పనిచేసిన మహిళా ఉద్యోగి నకిలీ ఖాతా పుస్తకాలతో రూ. 34,87,000లు కాజేసింది. ఈ విషయంలో సంబంధిత పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి మంగళవారం రాత్రి రామగిరి పీఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మరుసటి రోజు బేగంపేటలోని పోస్టల్ కార్యాలయం వద్ద విచారణ జరిపారు. నకిలీ పాసు పుస్తకాలతో పాటుగా గల్లంతైన డిపాజిట్లపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని మంథని సీఐ బీ రాజు గౌడ్ తెలిపారు. ఇక్కడ రామగిరి ఎస్సై చంద్రకుమార్ ఉన్నారు.